జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
## నిజామాబాద్
శనివారం 9 నవంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## వజ్ర ఇండస్ట్రీస్ పై ఎన్ ఫోర్స్ మెంట్ దాడులు

### 560 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం.. రైస్ మిల్లు సీజ్

**ప్రజా జ్యోతి వేల్పూర్ :** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ లోని వజ్ర ఇండస్ట్రీస్ పై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు దాడి చేశారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు తనిఖీలు కొనసాగాయి. పోలీసుల సాయంతో దాడి చేసిన ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు 560 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ శ్రీనివాస్, ఎస్సై నాగనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.



### వాల్మీకి రాసిన రామాయణం, అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ..

# మాకు ఆదర్శం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**వాల్మీకి రాసిన రామాయణాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ నడుస్తుంది. విద్యార్థులు విద్యతో పాటు మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను అలవారుచుకోవాలి.**



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన వాల్మీకి జయంతి ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ లి హాజరు కావడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సమస్త మానవాళికి ఆ శ్రీరాముని జీవిత చరిత్ర ఆదర్శం అని ఆ శ్రీరాముని జీవనయనమే రామాయణం అన్నారు ఆ మహాగ్రంధమే లేకుంటే రాముడేవరో మనకు తెలిసేది కాదని అలా తెలిసేలా రామాయన గ్రంధాన్ని రచించిన మహాపురుషుడె వాల్మీకి అన్నారు.ఆ మహనీయుని జయంతి సందర్బంగా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితిసే కార్యక్రమాన్ని తీసుకుకున్న మోర్చా జిల్లా కమిటీని వారు అభినందించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు విద్య అనేది ఒక విలువైన సంపద అని విద్యతో పాటు వినయం, విధేయత చాలా ముఖ్యం అని ఎడ్యుకేషన్, హార్డ్ వర్క్, డెసిప్లైన్ ఈ మూడు విద్యార్థుల భవిష్యత్ ను నిర్ణయిస్తాయన్నారు విద్యార్థులు విద్యతో పాటు వివిధ క్రీడా, సంస్కృతిక, కళ రంగాలలో కూడా రాణించాలని అన్నారు, అటువంటి నైపుణ్యాలను పెంపొందిం చుకొని విద్యార్థులు భవిష్యత్తును ఉన్నత లక్ష్యం చేరుకునేలా ఈ దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించేలా ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.విద్యతో పాటు మన భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను అలవాటు చేసుకొని వాటిని ఆచరిస్తూ భావి తరాలకు ఆదర్శంగా నిలవాలని ఎందుకంటే మన సంస్కృతి అనేది ఒక ధర్మం, ఆ ధర్మాన్ని ఆచరించాడు కాబట్టే శ్రీరాముడు దేవుడు అయ్యాడని అన్నారు కాబట్టి మనమందరం మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ భవితరాలకు వాటిని అందించాలని సూచించారు.అనంతరం వివిధ పోటిల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, నాగోళ్ళ లక్ష్మీనారాయణ,దేవర్ సంజు,పవర్ సాయినాథ్, బోత్ శేఖర్ ముత్యాలు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



### సిలబస్ పూర్తి చేసి ప్రత్యేక

## తరగతులు నిర్వహించండి

**- ప్రిన్సిపాల్ ల సమావేశం లో జిల్లా ఇంటర్ విద్య అధికారి**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో అన్ని గ్రూప్ ల తరగతులు సక్రమంగా నిర్వహిస్తూ, అధ్యాపకుల చే సిలబస్ పూర్తి చేయించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో శ్రీ రవికుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలకు ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయోగశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యార్థి ప్రాక్టికల్ తరగతులలో పాల్గొనేలా చూడాలని అన్నారు. వార్షిక పరీక్షల నిమిత్తం డిసెంబర్ లోగా సిలబస్ పూర్తి చేయడంతో పాటు ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఎంసెట్, ఎప్సెట్ సిలబస్ కూడా విద్యాబోధన చేయించాలని ఆదేశించారు. అలాగే వృత్తి విద్యా కోర్సులైన ఒకేషనల్ నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు ఆయా వృత్తి విద్యా కోర్సుల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను (ఆన్ ది జాబ్ ట్రైనింగ్ కేంద్రాలను) తరచుగా సందర్శించి విద్యార్థులు శిక్షణను పొందడంతో పాటు, సక్రమంగా శిక్షణ ఉపయోగించుకునేలా విద్య బోధన జరగాలని సూచించారు. ప్రతి విద్యార్థి డైరీ నిర్వహణ, నపుణ్య శిక్షణ పొందిన అంశాలను క్రోడికరించడం తో పాటు ఫైల్ లను తయారు చేయించాలని ఆదేశించారు. అలాగే ప్రతి జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించడంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు వారిని పరీక్షలకు సంసిద్ధం చేసేలా అధ్యాపకులచే కృషి చేయించాలని ప్రిన్సిపాల్ లను జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.

## చట్టం" సీఈఓ సిరిగాధ ప్రసాద్ ను సన్మానించిన ట్రస్మ




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో చట్టం సీఈవో సిరిగాధ ప్రసాద్ ను ట్రస్మా అధ్యక్షుడు లయన్ కొడాలి కిషోర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో స్కూల్, కాలేజీల వ్యవస్థ పై కళ్ళకు కట్టినట్లుగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు చూపేందుకు కృషి చేసిన చట్టం టివి, చట్టం దినపత్రిక యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు. అంతే కాకుండా కాలేజి యాజమాన్యం నేడు ఎదుర్కొంటున్న సమస్యలను సమాజానికి పరిచయం చేయడం సంతృప్తిగా ఉందని అన్నారు.

# ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** ఆర్మూర్ పట్టణంలోని సి కన్వెన్షన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లావణ్య శ్రీనివాస్,మాజి చైర్మన్ పండిత్ పవన్, కాంగ్రెస్ నాయకులు చిలుక రాజు, మడావేటి శ్రీకాంత్, ప్రముఖ వ్యాపారవేత్త పడాల్ మనోజ్, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి జాగృతి నాయకుడు



## - విజయ అగర్వాల్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన మక్కల సాయినాథ్

**ప్రజా జ్యోతి ఆర్మూర్ :** శుక్రవారం రోజున ఆర్మూర్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ అగర్వాల్ ఆద్వర్యం లో భారత జాగృతి ఆర్మూర్ నియోజకవర్గం అధ్యక్షులు అయినటువంటి మక్కల సాయినాథ్ గారు ఆర్మూర్ నియోజవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీ వినయ్ రెడ్డి గారి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్ అల్జాపూర్ , ఎస్.కె బబ్లూ , బత్తుల శ్రీనివాస్ గౌడ్ మరియు ఇతర కార్యకర్తలు , నాయకులు పాల్గొనడం జరిగింది



# రెంజల్ లో ఘనంగా సివి రామన్ జయంతి వేడుకలు



**రెంజల్ ప్రతినిధి నవంబర్ 08(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండల కేంద్రంలో సివి రామన్ జయంతి సందర్బంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాటాపూర్ ఫారం మరియు జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల రెంజల్ పూర్వ విద్యార్థులు ఎడపల్లి మండల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండలస్థాయి క్విజ్,రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఏంఇ వో కట్టా ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ బహుమ తులు పూర్వ విద్యార్థుల పక్షాన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి విజయ ఆనంద రావు వితరణ చేశారు. దాతలు:గడ్డం మధు, సూదన్ రెడ్డి.పి.నర్సింగ రావు,అనుపమ,కట్టా ఆంజనేయులు,కట్టా సాంబశివరావు,విజయ కిశోర్, మల్లవరపు ప్రసాద్ .సూరి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన అభిమానం ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**రెంజల్ ప్రతినిధి నవంబర్ 08(ప్రజాజ్యోతి ):**
ఉప్పొంగిన అభిమానం నూతనోత్తేజంతో రెంజల్ మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఎలాంటి పొలిటికల్ ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ లేకున్నా అట్టడుగు స్థాయి నుండి రాజకీయం మొదలుపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ గా విజయం సాధించి ప్రజా ప్రతినిధి గా పొలిటికల్ జీవితం మొదలుపెట్టారన్నారు.తక్కువ కాలంలోనే తన శక్తి సామర్థ్యాలతో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే గా గెలిచి అసెంబ్లీ లో అడుగుపెట్టారన్నారు.తాధానంతరం తన రాజకీయ వ్యూహాలు పద్దునైనా విమర్శనస్త్రాలతో అన్నతికాలంలోనే పెద్ద నేతగా గుర్తింపు పొంది ఎంపీ గా పార్లమెంట్లో అడుగుపెట్టారన్నారు.తన రాజకీయ జీవితంలో ఎన్నో సవాళ్లు కేసులు ఎదురైనా భయపడకుండా ఎదురుకొన్నరన్నారు.చెక్కు చెదరని మనోధైర్యంతో రాజకీయ ప్రత్యర్థులను మట్టి కరిపించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడమే కాకుండా ఏకంగా రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన డైనమిక్ లీడర్ ఏనుముల రేవంత్ రెడ్డి అని అన్నారు.ముఖ్యమంత్రి హొదాలో మొట్ట మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న రేవంత్ రెడ్డికి రెంజల మండల ప్రజల తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో అత్యున్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు జావిదోద్దీన్, నితిన్,హాజీ ఖాన్, అంజయ్య, ధనుంజయ్, సాయి రెడ్డి, సురేందర్ గౌడ్, రవి,కార్తీక్, రాజు, కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....



# రేవంత్ దమ్ముంటే హైదరాబాద్ నుండి పాదయాత్ర చేయాలి - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**-హైదరాబాద్ లో ఇళ్ళు కూల్చి నల్గొండ నుండి రేవంత్ పాదయాత్ర చేయడం విడ్డురం**

**- రేవంత్ సర్కార్ కు దమ్ముంటే హైదరాబాద్ నుండి పాదయాత్ర చేయాలనీ డిమాండ్**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఈ రోజు నల్గొండలో ముఖ్యమంత్రి రేవంత్ మొదలు పెట్టిన మూసి పరివాహక పాదయాత్రపై స్పందించిన నిజామాబాదు లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ పుట్టినరోజు సందర్బంగా ఈ ఒక్క రోజైన అయినా రాష్ట్ర ప్రజలకు గుర్తుండిపోయేలా ఏదైనా ఉపయోగపడె మంచి పని చేస్తారని భావిస్తే, మూసి పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేసే అబద్దపు ప్రచారానికి శ్రీకారం చుట్టరన్నారు ఆరు గ్యారంటీలు అమలు చేసారని పాదయాత్ర చేస్తున్నారా... రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసారని పాదయాత్ర చేస్తున్నారా... మహిళలకు 2500 ఇచ్చారని పాదయాత్ర చేస్తున్నారా... ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని పాదయాత్ర చేస్తున్నారా అని ఏద్దేవా చేసారు.మూసి పరివాహక ప్రజలు రెక్కలు ముక్కలు చేసుకొని కట్టుకున్న పేదోళ్ల ఇళ్లను హైదరాబాద్ లో కూల్చి.... నల్గొండలో పాదయాత్ర చేసి ఎవరిని ఓదార్చుతారు అని ఏద్దేవా చేసారు దమ్ముంటే రేవంత్ సర్కార్ హైదరాబాద్ లో కూల్చిన ఇళ్ళ దగ్గర నుండి పాదయాత్ర మొదలు పెట్టలని డిమాండ్ చేసారు.హైదరాబాద్ మూసి ప్రజలు పూలతో స్వాగతం పలుకుతారో... చెప్పులతో చీపీర్లతో స్వాగతం పలుకుతారో ప్రభుత్వానికి తెలిసోస్తుందని అన్నారు కాంగ్రెస్ హయాంలో ఇళ్లకు అనుమతులు ఇచ్చి, కరెంటు బిల్లు, ఇండ్ల బిల్లు అన్ని రకాల బిల్లులు కట్టించుకొని ఇప్పుడు అవి అక్రమాలు అని కూల్చడం దుర్మార్గం అన్నారు.అసలు మూసి మురికి కూపంగా మారడానికి 50 ఏళ్ల మీ కాంగ్రెస్ పాలన కాదా అని రేవంత్ ను ప్రశ్నించారు. మూసి ప్రక్షాళనకు బిజెపి నాయకులు వ్యతిరేకం కాదని ప్రక్షాళనతో పేదల ఇళ్ళు కూల్చాడానికి వ్యతిరేకం అని ప్రక్షాళనతో మీరు లక్ష కోట్లు దోచుకుంటాం అంటే దానికి మేము వ్యతిరేకం అని అన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి సోయి తెచ్చుకొని పరిపాలన చేయాలనీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలనీ, రైతు రుణమాఫీ, రైతుల హామీలను పూర్తిగా చేయాలనీ అన్నారు.

# సిఎం పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ





**- మకుటం లేని మహారాజు సీఎం రేవంత్ రెడ్డి**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశానుసారం ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు. నాయకులు కలిసికట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయాలని ఆయన అన్నారు. మండలంలోని త్రియంబపేట్. చంద్రన్ పల్లి. గ్రామాలలో మాజీ ఉపసర్పంచ్ బానోత్ చంద్రకళ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అయినా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ రబీ సీజన్ ఆరంభం నాటికి ప్రతి రైతుకు రైతుబంధును అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వరి ధాన్యాన్ని విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి 500 రూపాయల అదనపు బోనస్ ఇస్తుందని రైతులు గమనించాలన్నారు. పండ్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెపల్లి దశరథ్. డిసిసి డెలిగేట్ తలారి సుధాకర్. పిఎసిఎస్ డైరెక్టర్ సుధాకర్. మాజీ చైర్మన్ గోపాల్. మాది సాగునీటి సంఘం చైర్మన్ గట్టు కడారి. మాజీ ఉప సర్పంచ్ మోతిలాల్ నాయక్. తీర్మన్ పల్లీ మాజీ ఎంపీటీసి భూ లక్ష్మీ అసది పరమేశ్వర్. పూజ్యం రవికుమార్. వసంత్ రావు.మాజీ

# శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు



**- ఇప్పటివరకు 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**- రైతులకు 48 గంటల్లోపు బిల్లుల చెల్లింపులు**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్, నవంబర్ 08 : జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఇప్పటికే 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఎడపల్లి మండలం ఠానాకలాన్, నవీపేట మండలం అభంగపట్నం గ్రామాలలో సహకార సంఘాలు, ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది, ఎన్ని టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి, గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. అకాల వర్షాలు వంటివి లేకుండా వాతావరణం పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణకు సంబంధించి గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 670 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ, పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. ప్రతి రోజు సగటున 15 వేల నుండి 18 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం సేకరణ జరుగుతోంది, ఈ నెల 7 వ తేదీ నాటికే 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని వివరించారు. నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. రైతులకు సన్న ధాన్యానికి సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని, అనంతరం రూ. 500 బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ పీ.డీ సాయాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం రాజేశ్వర్, స్థానిక అధికారులు, సొసైటీల చైర్మన్ లు, తదితరులు ఉన్నారు.

